RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

quicktodaynews.com





## అంబరాన్నంటిన ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలు

**పీర్జాదిగూడ, సెప్టెంబర్21 (క్విక్ టుడే న్యూస్):**
బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌లలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒక్కచోట ఉంచి ఆడపడుచులు ఆడి పడి సందడి చేశారు. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో తరలివచ్చిన మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు. చిన్నారులు, మహిళల కోలాటాల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఆయా డివిజన్లలో మహిళలంతా వలయాకారంలో చేరి ఆడి పాడారు. ఐక్యత, సోదరభావం, ప్రేమను కలిపి మానవహారంగా ఏర్పడి పాటలు పాడారు. తర్వాత దగ్గరలో ఉన్న పుష్కరిణిల్లో బతుకమ్మలను విడిచిపెట్టారు. పూలనే దేవుళ్లుగా కొలిచే పండగ బతుకమ్మ. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా తొమ్మిది రోజులు ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బతుకమ్మ ఆటలు ఆడి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు.















**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com